తెలంగాణ శాసనసభ
TELTEL/2016/68867
తెలంగాణ శాసనసభ
TELANGANA SHASANA SABHA
తెలుగు దినపత్రిక

శాసనసభ
దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం
సంప్రదించండి: 9100900931

సంపుటి : 02 సంచిక : 210 | ఎడిటర్ పాలగోని రాజేష్ | 14 మంగళవారం జనవరి 2025 | పేజీలు 8 వేల 4



# జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ

**-పటిష్ట భద్రతను ఏర్పాటు చేసిన అధికారులు -జడ్ మోడ్ సొరంగం పొడవు 6.5 కిలోమీటర్ల**

**-టన్నెల్ నిర్మాణం కోసం ఏకంగా రూ.2,500 కోట్లు ఖర్చు**

న్యూఢిల్లీ, జనవరి 13 : ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం జమ్మూకశ్మీర్‌లోని సోన్‌మార్గ్ ప్రాంతంలో జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించారు. ప్రధాని రాక నేపథ్యంలో జమ్ముకశ్మీర్‌లో అధికారులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. టన్నెల్ ప్రారంభోత్సవంలో జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తదితరులు పాల్గొన్నారు. శ్రీనగర్ నుంచి కార్గిల్ వెళ్లే దారిలో శ్రీనగర్-లేహ్ జాతీయ రహదారిపై ఈ టన్నెల్‌ను నిర్మించారు. ఈ టన్నెల్ నిర్మాణం కోసం ఏకంగా రూ. 2,500 కోట్లు ఖర్చు చేశారు. భారత రక్షణ రంగానికి వ్యూహాత్మకంగా ఈ టన్నెల్ చాలా కీలకం కానుంది. ఈ జడ్ మోడ్ సొరంగం 6.5 కిలోమీటర్ల పొడవు ఉంది.

3

## అధికార లాంఛనాలతో మంద జగన్నాథం అంత్యక్రియలు

*హైదరాబాద్, జనవరి 13*
*నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మందా జగన్నాథం అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జగన్నాథం అంత్యక్రియలకు సంబంధించి ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది.*





## మరెక్కడా లేని విధంగా తెలంగాణ పథకాలు

**రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలకు 45 వేల కోట్ల ఖర్చు**

**ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడి**

ఖమ్మం,జనవరి13 :
ప్రజా సంక్షేమం కోసం దేశంలో ఎక్కడ కూడా తెలంగాణలో ఉన్నటువంటి వంటి పథకాలు లేవని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రైతు రుణం, ధాన్యం బోనస్ చారిత్రాత్మకమైన పథకాలు తెలంగాణ సర్కార్ ఇస్తుందన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలకు 45 వేల కోట్ల రూపాయాలు ఖర్చు పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఖమ్మం జిల్లాలో మల్లు భట్టి విక్రమార్క పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు భరోసాకు 19 వేల కోట్ల రూపాయలు.. ఆత్మీయ భరోసాకు 2 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఇక, ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అన్ని పథకాలను అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. ప్రతి స్కీంలో కన్ఫ్యూజన్ ఏం లేదు.. పథకాలపై సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నాం.. అలాగే, ఉపాధి హామీ పథకంలో సభ్యులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు అర్హులు అని వెల్లడించారు. ఇందులో సెంట్ భూమి లేని వారికి వర్తిస్తుంది అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన స్పష్టత ప్రభుత్వం దగ్గర ఉంది. అధికారులు ఇందిరమ్మ కమిటీలు సమన్వయంతో పని చేయాలి అని సూచించారు. గ్రామాల్లో గ్రామసభ డయాస్ ఏర్పాటు చేసి చర్చించాలి.. గ్రామాల్లో ముడు చోట్ల ఫ్లెక్సీలని ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.



## ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డిపై మూడు కేసులు నమోదు

కరీంనగర్, జనవరి 13
బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి పండుగపూట బిగ్ షాక్ తగిలింది. ఆయనపై పోలీసులు మూడు కేసులు నమోదు చేశారు. కరీంనగర్ వన్ టౌన్ పీఎస్‌లో ఈ కేసులు నమోదు అయ్యాయి. కరీంనగర్ ఆర్డీవో, లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పీఏల ఫిర్యాదు మేరకు బీఎన్ఎస్ యాక్ట్ 132, 115 (2), 352,292 కింద కేసులు నమోదు అయ్యాయి. మరో ఫిర్యాదు ఆధారంగా 126 (2),115(2) పోలీసులు కేసులు నమోదు చేశారు. ఆదివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కరీంనగర్ జిల్లా సమీక్షా సమావేశం రసాభాసగా మారింది.

5

# పేదల సొంత ఇంటి కల నెరవేరబోతోంది

**పేదలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామిని అమలు చేస్తోంది**

**మోడల్ ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన పొంగులేటి**

ఖమ్మం,జనవరి13(
:తెలంగాణ రాష్ట్రంలో పేదల సొంత ఇంటి కల నెరవేరబోతోందని రాష్ట గృహ నిర్మాణ, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. . తెలంగాణ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తోందని అన్నారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగిస్తున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గం కుసుమంచిలో నిర్మించిన మోడల్ ఇందిరమ్మ ఇళ్లను సోమవారం ప్రారంభించారు. రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించిన ఇంటిని మంత్రి శ్రీనివాస రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఎన్ని కుట్రలు, ఎన్ని ఆటంకాలు

4



ఎదురైనా పేదల కల నెరవేర్చుతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో రాజకీయాలు, కులమతాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు జరుగుతుందని తెలిపారు.

## కిషన్ రెడ్డి నివాసంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాని మోడీ,స్పీకర్ ఓం బిర్లా**

**చిరంజీవి, పలువురు కేంద్రమంత్రులు, నేతల రాక**

5

## ఈ ప్రభుత్వం ఆయువు నాలుగు నెలలే

**జాగ్రత్తగా ఉండు.. అంటూ సిఐకి జగన్ హెచ్చరిక**

కడప,జనవరి13(ఆర్ఎన్ఎ): పులివెందుల డీఎస్పీ మురళీ నాయక్‌పై వైకాపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ బెదిరింపులకు దిగారు. 'ఈ ప్రభుత్వం రెండు లేదా నాలుగు నెలల్లో మారిపోవచ్చు.. ఆ తర్వాత మీ కథ ఉంటుంది' అని హెచ్చరించారు. జగన్ సమీప బంధువు వైఎస్ అభిషేక్‌రెడ్డి అంత్యక్రియలు పులివెందులలో శనివారం జరిగాయి. ఈ కార్యక్రమానికి హాజరైన జగన్ తిరుగు ప్రయాణంలో హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. వివిధ విచారణల్లో భాగంగా డీఎస్పీ దూకుడు ప్రదర్శిస్తున్నారని జగన్ వద్ద వైకాపా నేతలు ప్రస్తావించారు. హెలిప్యాడ్ వద్ద ఆగిన జగన్.. డీఎస్పీని పిలిపించారు. డీఎస్పీ మరో ఇద్దరు సీఐలతో జగన్
వద్దకు వెళ్లారు. ఆయన్ను ఉద్దేశించి జగన్ తీవ్ర స్వరంతో మాట్లాడుతూ... జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. డీఎస్పీ మౌనంగా విని, అక్కడి నుంచి వెళ్లిపోయారు. రిమాండ్ ఖైదీ వర్రా రవీందర్‌రెడ్డిని ఇటీవల రెండు రోజుల కస్టడీలో విచారించారు. కడప ఎంపీ అవినాష్‌రెడ్డి పీఏ రాఘవరెడ్డికి 41ఏ నోటీసు ఇచ్చి పలుమార్లు విచారించారు. వీరందరినీ డీఎస్పీనే విచారిస్తూ వివరాలు రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డీఎస్పీ తన బాధ్యతలను నిర్వహిస్తుండగా అందరిముందు బెదిరించడం పోలీసుశాఖలో చర్చనీయాంశమైంది.

# ప్రకృతితో కలసి నడవడమే సంక్రాంతి పరమార్థం !

సోమవారం 13-1-2025

మన వేదాలు, ఉపనిషత్తులు సృష్టిలోని ప్రతి దానిలోనూ భగవంతుడిని చూడాలని చెప్పాయి. ప్రతి ఒక్కరూ తనలాగే చూడగలిగితే జీవితం సంతోషంగా సాగిపోతుంది. ప్రకృతి పట్ల కృతజ్ఞతతో ఉండటం అంటే ప్రకృతిని నాశనం చేయకుండా ఉండడమే. ప్రకృతితో కలిసి బతకడమే. అలా జీవించగలిగినప్పడే ఎలాంటి విపత్తులు రావు. సంక్రాంతి కూడా ప్రకృతికి కృతజ్ఞత చెప్తూ జరుపుకునే పండుగే. సంక్రమణంలో భాగంగా పుష్య మాసంలో సూర్యుడు ధనూరాశి నుంచి మకరరాశిలోకి ప్రవేశిస్తాడు. ఆ పర్వకాలమే సంక్రాంతి. ఇది మూడు రోజుల పర్వం. పంట చేతికి అందటం వల్ల రైతులు ఆనందోత్సాహాలతో గడిపే సమయం ఇది. తమకు పాడిపంటలనిచ్చిన పండుగగా రైతులు సంక్రాంతిని కృతజ్ఞతా పూర్వకంగా జరుపుకొంటారు. పంటను చేతికిచ్చిన భగవంతుడికి, పొలాల్ని దున్నే ఎద్దులకు ఈ పండుగ ద్వారా ధన్యవాదాలు తెలుపుతారు. భోగి, సంక్రాంతి, కనుమ పర్వాల్లోని అంతరార్థం ఇదే. ఈ పండుగ నాటికి రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం ఇంటికి చేరుతుంది. అందుకే సంతోషంతో ఈ పండుగ చేసుకుంటారు. తమకు వ్యవసాయంలో సహాయం చేసిన పశువులకు కృతజ్ఞతతో పూజిస్తారు. విత్తనం వేసింది మొదలు పంట నూర్పుళ్ళ వరకు సహాయం చేసినందుకు కూలీలకు పండిన ధాన్యంలో కొంత ఇస్తారు. అలాగే గంగిరెద్దుల హరిదాసులు, జంగాలు అందరూ ఈ పండగ రోజుల్లో కనిపిస్తారు. ప్రజలు సంతోషంగా వాళ్లకు దానధర్మాలు చేస్తారు. అందరూ కలిసి జీవించే సమైక్య జీవనానికి ప్రతీక సంక్రాంతి పండుగ. మకర సంక్రాంతి సూర్యుణ్ని ఉద్దేశించి చేసే మహా పర్వదినం. సూర్యుడు మానవ ప్రపంచానికి నేత్రం వంటివాడు. అతను లేకుంటే ప్రపంచానికి వెలుగు ఉండదు. సూర్యుడే మానవాళికి ఆరోగ్య ప్రదాత. సూర్యకాంతి వల్లే ప్రకృతి వికసిస్తుంది. సౌందర్యాన్ని ఆవిష్కరిస్తుంది. మేఘాలు ఏర్పడతాయి. వర్షాలు కురుస్తాయి. పంటలు పండుతాయి. చెట్లు పెరుగుతాయి. మానవుల జఠరాగ్ని ఆరిపోకుండా ఉంటుంది. శరీర అవయవాలన్నీ చక్కగా పనిచేస్తాయి. ఈ విధంగా మకర సంక్రాంతి ఆరోగ్య కారకమైన పండుగగా కూడా విరాజిల్లుతున్నది.శ్రమైక జీవన సౌందర్యానికి, సామాజిక సమైక్య మాధుర్యానికి ప్రతీక సంక్రాంతి. సర్వజన హితాన్ని ఆకాంక్షిస్తూ, సమష్టి తత్వాన్ని ప్రతిబింబిస్తుంది ఈ పండుగ. తెలుగు లోగిళ్లను వెలుగు వాకిళ్లుగా మార్చే ముచ్చటైన, ముగ్ధమనోహరమైన మూడు పండుగల సమాహారంగా సంక్రాంతి సౌందర్యం వెల్లివిరు స్తుంది. సంక్రాంతి అంటే 'చేరుట' అని అర్థం కూడా ఉంది. సంక్రాంతికి ఒక రోజు ముందు భోగి పండుగతో సంబురాలు మొదలవుతాయి. భోగి అంటే భోగ భాగ్యాలను అనుభవించే రోజని అర్థం. పాడి పంటలు సమృద్ధిగా ఇళ్లకు వచ్చే సమయం కావటంతో రైతులు ఎంతో ఆనందంగా ఉంటారు. ఈ రోజు సూర్యోదయా నికి పూర్వమే నిద్రలేచి అభ్యంగన స్నానం చేసి, ప్రతి ఇంటి ముందు భోగి మంటలు వేస్తారు. పాతకు స్వస్తి చెప్పి నూతనత్వానికి స్వాగతం పలుకుతూ భోగి మంటల్లో పనికిరాని దుస్తులు, వస్తువులను వేసి పీడలను, అరిష్టాలను తొలగించుకుంటారు. భోగి పండుగ రోజు ఉదయం పిల్లలకు స్నానాలు చేయించి కొత్తదుస్తులు వేసి వారిని తూర్పు వైపునకు కూర్చోబెట్టి రేగుపళ్లు, చిల్లర నాణేలను కలిపి వారి తలపై పోస్తారు. తర్వాత పిల్లలకు హారతి ఇస్తారు. ఇలా చేయడం ద్వారా వారిపై పడిన దిష్టి తొలగిపోతుందని భావిస్తారు. అంతేకాకుండా పిల్లల ఎదుగుదలకు తోడ్పడుతుంది. బాహ్య నేత్రాలకు కనిపించని బ్రహ్మరంధ్రం తలపై భాగంలో ఉంటుంది. భోగిపళ్లను తలపై పోయడం ద్వారా అవి బ్రహ్మ రంధ్రాన్ని ప్రేరేపిస్తాయి. తద్వారా పిల్లల బుద్ధి వికసిస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి. మకర సంక్రాంతి విశేష పర్వదినం. సూర్యుడు ఉత్తరాయణంలోకి ప్రవేశించే ఈ పుణ్యదినాన సూర్యునికి అర్ఘ్యాలు ఇవ్వడం, పూజలు చేయడం, దాన

ధర్మాలు చేయడం పరిపాటి. కాల గమనం దక్షిణాయనం నుంచి ఉత్తరాయణంలోకి ప్రవేశిస్తున్నందున శరీరానికి సమతౌల్యం అవసరం. ఇందుకోసం నువ్వులు కలిపిన చక్కెరను తినడం, బెల్లంతో కలగలిపి చేసిన నువ్వుల లడ్డూలను తినడం కనబడుతుంది. పండుగ రోజున నెయ్యిని, కంబళ్లనూ, బెల్లాన్నీ, దానం ఇవ్వడం, ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులను వేయడం సంప్రదాయంగా వస్తున్నది. సూర్యుడి రథాన్ని ముగ్గుగా వేసి, దానిపై పేడతో చేసిన గొబ్బెమ్మలను, నువ్వులు, బియ్యం, చెరుకుగడలను ఉంచడం ప్రతి ఇంటి వాకిటా కనబడుతుంది.శ్రమైక జీవన సౌందర్యానికి, సామాజిక సమైక్య మాధుర్యానికి ప్రతీక సంక్రాంతి. సర్వజన హితాన్ని ఆకాంక్షిస్తూ, సమష్టి తత్వాన్ని ప్రతిబింబిస్తుంది ఈ పండుగ. తెలుగు లోగిళ్లను వెలుగు వాకిళ్లుగా మార్చే ముచ్చటైన, ముగ్ధమనోహరమైన మూడు పండుగల సమాహారంగా సంక్రాంతి సౌందర్యం వెల్లివిరుస్తుంది. ఎన్నో ఆచారాలు, సంప్రదాయాలు, సంస్కృతులు, వైజ్ఞానికపరమైన అంశాలు ఈ వేడుకలో దాగి ఉన్నాయి. బొమ్మల పండుగ, ముగ్గుల పండుగ, పంటల పండుగ, పశువుల పండుగ, పెద్దల పండుగ, పెద్ద పండుగ? ఇలా సంక్రాంతికి ఎన్నో పేర్లు. వీటన్నిటికన్నా సంక్రాంతి అనగానే మనకు గుర్తుకు వచ్చేవి ప్రతి ఇంటి ముంగిటా మెరిసిపోయే ముగ్గులు, గొబ్బెమ్మలు, హరిదాసుల భజనలు, గంగిరెద్దుల ఆటలు, భోగిమంటలు, అరిసెలు, బొమ్మల కొలువు వంటివి ఆనందాన్ని ఇస్తాయి. సంక్రాంతి పుష్యమాసంలో వస్తుంది. వరుస ప్రకారం పుష్యమాసం సంవత్సరంలో పదో మాసం. ఈ నెలలో పూసగుచ్చడానికి కూడా పొద్దు ఉండదని నానుడి.చల్లచల్లని గాలులు మేనును స్పృశించడం, మంచుజల్లులు పుడమిని ముద్దాడటం. ఇవన్నీ పుష్య సోయగాలే. పుష్య అంటే పోషణ శక్తి కలదని అర్థం. పుష్య పూర్ణిమ నాటి రాత్రి సిద్దాంతులు దూదిని మంచులో ముంచి ఆ మర్నాడు దాన్ని పిండి ఆ ప్రక్రియలో వచ్చిన నీటి చినుకుల్ని బట్టి వర్ష నిర్ణయం చేసేవారని చెబుతారు. ఎన్ని చుక్కలు జారిపడితే అన్ని కుంచాల వాన కురుస్తుందని అంచనా వేసేవారు. ప్రాచీన కాలంలో ప్రకృతి పరిశీలన ద్వారా మనిషి సాధించిన వైజ్ఞానిక ప్రగతికి ఇది ప్రతీకగా కనిపిస్తుంది.అలాగే దేవుడికి కృతజ్ఞతతో పూజలు చేస్తారు. కళ్లాపి చల్లడం. ముగ్గులు వేయడం. గొబ్బిళ్ళు పెట్టడం, పతంగులు ఎగరవేయడం. భోగిమంటలు వేయడం ద్వారా ఈ పండగ రోజుల్లో ప్రకృతిని అరాధిస్తారు. అందుకే ప్రజలు ఒకరితో మరొకరు కృతజ్ఞతతో మెలగాలని వాటి చెప్పే పండుగ పరమార్థం.




# మకర సంక్రాంతితో ఉత్తరాయణం ప్రారంభం

## పుణ్యాకార్యాలకు ఆరోజు మంచిదని నమ్మకం

తిరుమల,జనవరి13

: హిందువుల పండుగలలో ముఖ్యమైనది..తెలుగువారికి అతి పెద్ద పండుగ మకర సంక్రాంతి. ఈ రోజు సూర్యుడు తన దిశను దక్షిణం వైపు నుంచి ఉత్తరం వైపు మార్చుకుంటాడు. ఉత్తరాయణం మొదలయ్యే ఈ సమయం దేవతలకు రాత్రి పూర్ఖై సూర్యోదయం అయ్యే సమయం. దేవతలు నిద్రలేచే ఈ సమయాన్నే ఉత్తరాయణ పుణ్యకాలం అంటారు. ఇంత విశేషమైన రోజు చేసే స్నానం, దానం అనంత ఫలితాన్ని అందిస్తాయి. ఈయేడు మకర సంక్రాంతి జనవరి 14 మంగళవారం వచ్చింది. ఈ రోజు స్నానం, దానం చేసేందుకు పుణ్యకాలంగా భావిస్తారు. జనవరి 14 మంగళవారం మకర సంక్రాంతి - ఉత్తరాయణం ప్రారంభం కానుంది. పాడ్యమి తిథి - మంగళవారం రాత్రి 3.28 నిముషాలవరకూ ఉంది..అంటే తెల్లవారితే బుధవారం శ్రీరామచంద్రుడి నక్షత్రం అయిన పునర్వసు ఉదయం 10.52 వరకు ఉంది. మృత ఘడియలు ఉదయం 8.28 నుంచి 10.03 వరకు ఉన్నాయి తిరిగి రాత్రి తెల్లవారుజామున 4.43 నుంచి 6.20వరకు ఉంటాయి. దుర్ముహూర్తం ఉదయం 8.51 నుంచి 9.35 వరకు తిరిగి రాత్రి 10.49 నుంచి 11.41 వరకు ఉంటుంది. సూర్యోదయం ఉదయం 6.38 ,సూర్యాస్తమయం సాయంత్రం 5.40సూర్యోదయానికి ముందే స్నానమాచరించి..సూర్యభగవానుడికి అర్ఘ్యం విడిచిపెడతారు. వర్జ్యం, దుర్ముహూర్తం లేని సమయంలో పెద్దలకు తర్పణాలిస్తారు. పెద్దలను పూజిస్తారు. మకర సంక్రాంతి రోజు పెద్దలను పూజించాల్సిన పుణ్యకాలం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 వరకు ఉంటుందని చెబుతున్నారు. దేశవ్యాప్తంగా మకర సంక్రాంతిని విశేషంగా జరుపుకుంటారు. వివిధ ప్రాంతాల్లో వివిధ పేర్లతో , విభిన్న సంప్రదాయాలను అనుసరించి పండుగ చేసుకుంటారు. ఈ రోజు పిండివంటలు ఇరుగు పొరుగు పంచుకుంటారు. శక్తికొలది దానాలు చేస్తారు. చలికాలం కావడంతో దుప్పట్లు, దుస్తులు దానం చేస్తారు. వీటితో పాటూ పిండి వంటలు, నువ్వులు, లడ్డూలు పంచిపెడతారు. ఏడాది మకర సంక్రాంతికి ఓ రోజు ముందు భోగి నుంచి కుంభమేళా ప్రారంభమవుతోంది. సంక్రాంతి పర్వదినం, కుంభమేళా సందర్భంగా ప్రయాగ్ రాజ్ త్రివేణి సంగమంలో స్నానమాచరించేందుకు భక్తులు పోటీపడతారు. సాధారణంగా సంక్రాంతి రోజు నదీస్నానం ఉత్తమం.. అత్యంత పవిత్రంగా భావించే కుంభమేళా జరిగే ప్రదేశాల్లో నదీస్నానం ఆచరించడం మరింత పుణ్యఫలం అని పండితులు చెబుతున్నారు. మకర సంక్రాంతి రోజు సూర్య భగవానుడు తన దిశను మార్చునే సమయంలో శని దేవుడి గృహంలో సంచరిస్తాడని చెబుతారు. సూర్యుడి తనయుడు శని. మకర సంక్రాంతి రోజు శనిని పూజించడం ద్వారా గ్రహదోషాలు తొలగిపోతాయని..అందుకే ఈ రోజు నదీ స్నానం ఆచరించిన తర్వాత సూర్యుడికి అర్ఘ్యం ఇవ్వడంతో పాటూ శని భగవానుడిని స్మరించాలని చెబుతారు. నువ్వులు దానం చేయడం, నువ్వులతో చేసిన పిండివంటలు పంచిపెట్టడం ఈ కోవకే చెందుతుంది.

# కోడి పందాలను ప్రారంభించిన డిప్యూటి స్పీకర్

విజయవాడ,జనవరి13

సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఏపీలోని పలు ప్రాంతాల్లో కోడి పందేలు నిర్వహిస్తున్నారు. కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గంలోని సూరంపల్లి, రామవరప్పాడు, అంపాపురంలో వీటిని నిర్వహించారు. పల్లెల్లోని బరుల్లోనూ పందేలు ఏర్పాటు చేశారు. వీటిని చూసేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలో కోడి పందేలు జోరుగా సాగుతున్నాయి. నందిగామ, చందర్లపాడులో ఈ పోటీలు సాగుతున్నాయి. కంచికచర్ల మండలం గండేపల్లి వద్ద టెంట్లు ఏర్పాటు చేసి భారీ ఎత్తున పందేలు నిర్వహిస్తున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా కాళ్ల మండలం పెదఅమిరంలో కోడి పందేలను డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు ప్రారంభించారు.

# భగవంతుడికి కృతజ్ఞతగా ఉండాలి

తిరుమల,జనవరి13 సూర్యుడు మకరరాశిలో ప్రవేశించిన రోజే సంక్రాంతి. దేవుడికి ఎన్నో సార్లు మొక్కాం కానీ మా మొర ఆలకించడం లేదని అంటుంటారు కొందరు. భక్తితో మొక్కకేస్పొయినా, వాళ్లను మాత్రం లక్షణంగా చూస్తున్నాడని ఆరోపిస్తుంటారు ఇంకొందరు. రోజు గుడికి వెళ్లే వాళ్లు, ఇంట్లో పూజలు చేసి. భగవంతుడిని కొలిచే వాళ్లను పట్టించుకోవడం లేదని వాపోతుంటారు మరి కొందరు. ఆ దేవుడికి మా మీద ఇంకా యకలగలేదని మరికొందరు బాధపడుతూ ఉంటారు. నిజానికి పూజలు, వ్రతాలు, ప్రార్థన... దేవుడి మీద, సమ్మకంతో చేసేవి. మరి భగవంతుడు కరుణించాలంటే... మంచి ప్రవర్తన కలిగి ఉండాలి. కృతజ్ఞతతో మెలగాలి. దేవుడికి పూజలు చేసేటప్పుడు కోర్కెలు తీర్చమని అడిగేటప్పుడు మనసులో ఎలాంటి దురుద్దేశ్యం ఉండకూడదు. అలాగే అవి ఇతరులకు కీడు చేసేవి కాకూడదు. సుఖాలు, సంతోషాలు కావాలని దేవుడిని అడగడం కంటే నీతి నిజాయితీతో ప్రవర్తిస్తామని.. దేవుడికి మాట ఇవ్వడం ముఖ్యం. భక్తులు దేవుడిపట్ల కృతజ్ఞతతో వ్యవహరిస్తారు. అందుకోసమే పూజలు ప్రార్థరలు, వ్రతాలు చేస్తారు. అలా కాకుండా ఐశ్వర్యం, ఉద్యోగం, పదవి లాంటివి ఇవ్వాలని అడగకూడదు. తెలివి తేటలు, ప్రతిభతో మనిషి వాటిని సాధించుకోవాలి. 'దేవుడా నీవే నాకు దిక్కు, నేనేం చేయను, నీవే నాకు అన్ని చేసిపెట్టాలని మొక్కుకుంటే ఫలితం ఉండదని పురాణాలే చెప్తున్నాయి. ప్రతి ఒక్కరూ తప్పక ప్రయత్నం చేయాలని సూచించాయి. గుడికి వెళ్లినప్పుడు దేవుడిని పూజిస్తూ, లోపలున్న చెడు స్వభావాన్ని తొలగించుకోవాలని పురాణాలు చెప్తున్నాయి. దేవుడు గుడి మాత్రమే కాదు ప్రకృతిలోని ప్రతి ఒక్కటి పూజనీయమే. సాటి మన్నుషులు, చెట్లు, పుట్టలు, ఆకులు,నదులు.. అన్నీ.అందుకే. నదులు, చెట్లను పూజించే సంప్రదాయం వచ్చింది. అంటే మనిషి జీవించడానికి యోగపడే ప్రతిదానికీ కృతజ్ఞత తెలపాలి. పూజించడం. ప్రార్థన చేయడం కూడా అలాంటివే.

# నదీస్నానం ఎంతో మంచిది

## సంక్రాంతికి సూర్య నమస్కారం తప్పనిసరి

విజయవాడ,జనవరి13 సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించినప్పుడు మకర సంక్రాంతి పండుగను జరుపుకుంటారు. ఈ రోజున గంగాతోపాటు ఇతర పవిత్ర నదులలో స్నానానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. కానీ అలా కుదరని పక్షంలో ఇంట్లోనే స్నానం చేసే నీటిలో గంగాజలం కలుపుకుని స్నానం చేయాలి ఇలా చేయడం వల్ల గంగాస్నానం చేసినంత ఫలితం ఉంటుంది. మత విశ్వాసాల ప్రకారం మకర సంక్రాంతి రోజున స్నానం చేయడం, దానం చేయడం వల్ల వారి సంపదకు హాని ఉండదు. ఇది కాకుండా మకర సంక్రాంతి రోజున ఉడకబెట్టిన పప్పు, బియ్యం దానం చేస్తారు. అంతేకాకుండా నువ్వులు, చిర్వా, ఉన్ని బట్టలు, దుప్పట్లు మొదలైన వాటిని దానం చేయడం కూడా మంచిది. వైదిక క్యాలెండర్ ప్రకారం మాఘ మాసంలోని రోజున ఆత్మకు కారకుడైన సూర్యభగవానుడు ధనుస్సు రాశి నుంచి బయటకు వెళ్లి మకరరాశిలోకి ప్రవేశిస్తాడు. అందుకే జనవరి 14, 2025న మకర సంక్రాంతిని జరుపుకుంటారు. ఈ రోజున ఉదయం 09.03 గంటల నుంచి సాయంత్రం 05.46 గంటల వరకు శుభముహూర్తం. ఈ కాలంలో స్నానం, ధ్యానం, పూజలు, జపం, తపస్సు, దాన ధర్మాలు చేయవచ్చు. అదే సమయంలో మహా పుణ్యకాలం ఉదయం 09.03 నుంచి 10.48 వరకు ఉంటుంది. ఈ కాలంలో పూజలు, దానం చేయడం వల్ల సూర్యభగవానుడి విశేష ఆశీస్సులు లభిస్తాయి. జ్యోతిష్యుల అభిప్రాయం ప్రకారం జనవరి 14న సూర్యభగవానుడు ధనుస్సు రాశిని వదిలి ఉదయం మకరరాశిలోకి ప్రవేశిస్తాడని తెలిపారు. సంక్రాంతి సూర్యభగవానుడి రాశి మారిన తేదీన జరుపుకుంటారు. అందుకే జనవరి 14న మకర సంక్రాంతిని జరుపుకుంటారు. మకర సంక్రాంతి రోజున సూర్యోదయానికి ముందే నిద్ర లేవాలి. ఈ సమయంలో సూర్య భగవానుడికి నమస్కరిస్తూ రోజును ప్రారంభించండి. మీ ఇంటిని శుభ్రం చేసుకోవాలి. అరోజువారీ పనులు పూర్తి చేసిన తర్వాత, సౌకర్యవంతంగా ఉంటే గంగా లేదా పవిత్ర నదిలో స్నానం చేయండి. సౌకర్యం లేకుంటే గంగాజలం ఉన్న నీటితో స్నానం చేయండి. పసుపు రంగు దుస్తులు ధరించండి. ఆ తరువాత సూర్య భగవానుడికి నీటిని సమర్పించి, నువ్వులను తీసుకుని ప్రవహించే నీటి ప్రవాహంలో తేలే విధంగా వేయండి. సరైన ఆచారాలతో సూర్య భగవానుడిని పూజించండి. పూజ సమయంలో సూర్య చాలీసా పఠించండి. చివరగా హారతి చేయడం ద్వారా పూజను ముగించండి. పూజ తర్వాత అన్నదానం చేయండి. మకర సంక్రాంతి రోజున పూర్వీకులకు నైవేద్యాలు, పిండదానం కూడా చేస్తారు.సంక్రాంతి మరుసటి రోజు కనుము. ఇది రైతులకు ఎంతో ముఖ్యమైన పర్వదినం. వ్యవసాయమే ఆధారమైన మన దేశంలో ఈ కనుము నాడు వ్యవసాయ పరికరాలను చక్కగా అలంకరించడం, పశుసంపదకు పూజలు చేయడం, ఎడ్లబండ్లను కాగితాలతో అలంకరించడం, పూజించడం కనబడుతుంది. ఈ పర్వదినం రోజు వ్యవసాయదారులందరూ తమ ఇళ్లల్లో చక్కగా పూజలు నిర్వహించుకొని, ఎడ్లబండ్లపై గ్రామవీధులలో ఊరేగుతారు. ప్రధానకూడళ్లలో ఎడ్లబండ్లను ప్రదర్శనగా ఉంచడం పరిపాటి.

# గొబ్బెమ్మలు..ఆటపాటలు...పిండివంటలు

## సంక్రాంతి సంబరాల్లో అన్నీ ప్రత్యకమే

భీమవరం,జనవరి13

తెలుగు ప్రజలు జరుపుకొనే అతి పెద్ద పండుగ సంక్రాంతి.. ముఖ్యంగా కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంత వాసులు ఈ పండుగను నాలుగు రోజుల పాటు చేసుకుంటారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించిన రోజునే మకర సంక్రాంతిగా జరుపుతారు. గొబ్బెమ్మలు, భోగి మంటలు, గంగిరెద్దులు, పిండి వంటలు, హరిదాసు కీర్తనలు, రథం ముగ్గులు, కోడి పందేలతో సంబరాలు చేసుకుంటారు. ఈ పండుగ తొలి రోజును 'భోగి'గా, రెండో రోజును 'మకర సంక్రాంతి'గా, మూడో రోజును 'కనుమ' పండగగా పిలుస్తారు. ఇక, నాలుగో రోజును 'ముక్కనుమ' అంటారు. కాగా, ఈ రోజు సూర్యోదయానికి ముందే నిద్రలేచి స్నానాలు చేసిన తర్వాత ప్రతి ఇంటి ముందు భోగి మంటలు వేసుకొని పాతకికి స్వస్తి పలికి నూతనత్వానికి స్వాగతం పలుకుతూ భోగి మంటలల్లో పాత పనికిరాని వస్తువులను, పీడలను వేసి, తమకు ఉన్న అరిష్టాలను తొలగించుకుంటారు. తెల్లవారక ముందే భోగి మంటలతో మొదలుకుని కుటుంబంలో ఆనంద కోలాహలం స్టార్ట్ అవుతుంది. మనలో ఉన్న బద్ధకాన్ని, అశ్రద్ధను, మనసులో ఉన్న చెడును ఈ భోగి మంటలలో వేసి నేటి నుంచి నూతన ఆనంద, ఆప్యాయతలతో ఉన్న జీవితాన్ని ప్రారంభిస్తున్నామని ఆత్మారామునికి ప్రజలు మాట ఇస్తారు. రేగి పండ్లను బదరీఫలం అని కూడా పిలుస్తుంటారు. ఆ పరమ శివుడ్ని ప్రసన్నం చేసుకోవడానికి నారాయణులు బదరికావనంలో ఘోర తపస్సు చేసినప్పుడు.. ఆ సమయంలో దేవతలు వారి తలల మీద బదరీ ఫలాలని కురిపించడంతో.. ఆనాటి సంఘటనకు ప్రతీకగా పిల్లలను నారాయణుడిగా భావించి భోగిపండ్లను పోసే సంప్రదాయం వచ్చిందని చెప్తుంటారు. ఇక, భోగి ముగిశాక సూర్యుడు దక్షిణాయణం నుంచి ఉత్తరాయణంలోకి వస్తాడు. ఆ రోజే మకర రాశిలోకి ప్రవేశిస్తాడు.. సంక్రాంతి సూర్యుడి పండుగ.. కాబట్టి సూర్యుణ్ని పోలిన గుండ్రని రూపం, ఎర్రటి రంగుతో దీనికి అర్కఫలం అనే నామాకరణం వచ్చింది. సూర్య భగవానుడి ఆశీస్సులు పిల్లవాడికి లభించాలనే సూచనగా ఈ భోగిపండ్లను పిల్లలపై పోస్తుంటారు. కౌమర్యంలోకి అడుగు పెట్టడానికి ముందే అంటే.. దాదాపు 12 ఏళ్లలోపు చిన్నారుల తలపై ఈ భోగి పండ్లను పోయవచ్చు అన్నమాట. సూర్యుడు దక్షిణాయనంలో ఉండే చివరి రోజే భోగి పండగా. ఈ రోజు చలి తారస్థాయికి చేరుకుంటుంది. కాబట్టి, భోగిమంటలు వేసుకోమని సంప్రదాయం వచ్చింది. భోగినాటికి ఉధృతంగా ఉండే చలి వల్ల క్రిమికీటకాలు ప్రబలే ఛాన్స్ ఉంటుంది.. కనుక, భోగిమంటలు వాతావరణంలోకి వెచ్చదనాన్ని నింపడంతో.. సంక్రాంతి నాటికి పంట కోతలు పూర్తవడంతో పాటు పొలాల నుంచి పురుగూ పుట్రా కూడా ఇళ్ల వైపుగా వస్తుంటాయి. వీటిని తిప్పికొట్టేందుకు కూడా భోగి మంటలు ఎంతో ఉపయోగపడతాయి. ఇక, భోగి మంట వెనక మరో అంశం కూడా ఉంది. సంక్రాంతి రోజు నుంచి సూర్యుడు ఉత్తరాయణంలోకి అడుగుపెడతాడు. దీంతో ఎండ వేడిలో ఒక్కసారిగా చురుకుదనం స్టార్ట్ అవుతుంది. పరిసరాలలోని ఉష్ణోగ్రతలలో ఒక్కసారిగా వచ్చే ఈ మార్పుని తట్టుకునేందుకు శరీరం ఇబ్బందికి గురైతుంది. దీంతో జీర్ణ సంబంధమైన సమస్యలు ఏర్పడే అవకాశం ఉంది. భోగి మంటలతో రాబోయే మార్పుకి శరీరాన్ని రెడీ చేసినట్లవుతుంది. ఇక్కడ మనం ఒక విషయం గమనించాలి.. భోగి మంటలు కేవలం చలి మంటలే కాదు.. అగ్ని దేవుడిని ఆరాధించుకునే ఒక సందర్భం కూడా.. కాబట్టి భోగిమంటలు వేసుకునేందుకు పెద్దలు కొన్ని సూచనలు చేశారు. హోమాన్ని ఎంత పవిత్రంగా రాజేస్తామో భోగి మంటను కూడా అంతే పవిత్రంగా ప్రారంభించాలట. ఇందుకోసం సూర్యాదయానికి ముందే నిద్రలేచి స్నానం చేసి.. శుచిగా ఉన్న వ్యక్తి చేతనే భోగి మంటని వెలిగింప చేయాలి.. అది కూడా కర్పూరంతో వెలిగిస్తే చాలా మంచిదని చెబుతారు.



# నేటి నుండి పాత పంటల జాతర ప్రారంభం

జహీరాబాద్ శాసన సభ దినపత్రిక జనవరి 13

జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని చిరుధాన్యాలకు మరో పేరైనా డిడిఎస్ సంస్థ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంస్థ స్థాపించినప్పటి నుండి కొనసాగుతున్న పాత పంటల జాతరను సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండల పరిధిలోని వడ్డీ గ్రామంలో 25 వ పాత పంటల ప్రారంభమవుతుందని సంస్థ ప్రతినిధులు దివ్య సోమవారం పట్టణ పరిధిలోని పస్థాపూర్ డిడిఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పాత పంటల జాతర ఈ నెల 14 న ప్రారంభమై సుమారు నెల రోజులపాటు 400 కిలోమీటర్లు సంచరిస్తూ సంస్థ ఉనికిని విస్తరణ చేసేవిదంగా పాత పంటల విత్తనాలతో అలంకరణ చేసిన ఎడ్ల బండ్లను ఊరేగిస్తూ, సంఘము మహిళల ఆట పాటలతో కొనసాగుతు ఫిబ్రవరి 11 తారీఖున ఝరాసంగం మండలం మాచునూర్ లోని పచ్చసాలె ప్రాంగణంలో ముగుస్తుందని అన్నారు. ఈ జాతరలో గ్రామీణ ప్రాంతంలో కొనసాగుతున్న సుస్థిర వ్యవసాయం యొక్క ఆవశ్యకత, విధానాల గురించి చర్చలు జరుగుతాయని, ప్రాంతీయమైన పాత పంటలు, ఆడవాళ్ళ తెలివిజ్ఞానం, వ్యవసాయం -తిండి, సంస్కృతికి చాలా ముఖ్యమైన స్థానం ఉన్నదని తెలియజేయడం ఈ ఏడాది జరుపుకుంటున్న 25వ పాత పంటల జాతర ముఖ్య ఉద్దేశం అని అన్నారు ఈ జాతర ప్రారంభ సభకు ఐ.సి.ఎ.ఆర్ అటారి పదవ జోన్ డైరెక్టర్ డాక్టర్ షేక్ ఎన్. మీరా, స్థానిక జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్ ముఖ్య అతిథులుగా వస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో సంస్థ జాయింట్ డైరెక్టర్,ఎ గిరిధర్ బాబు,సంస్థ ప్రతినిధి మాణిక్యం, సుంచు నర్సింహులు వినయ్ మంజుల స్వరూపమ్మ పుణ్యమ్మ , మహిళా సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి.**


ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 13



తెలుగు రాష్ట్ర ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. సంక్రాంతి కనుమ పండుగలను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు సమృద్ధి సంతోషాలకు ప్రతీక ఈ సంక్రాంతి పండుగ అని అందరి జీవితాల్లో సుఖసంతోషాలు సౌభాగ్యం ఆయురారోగ్యాలతో ప్రజలందరూ చిరు సంపదలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# ఘనంగా భవానీ మాత యజ్ఞం

జహీరాబాద్ శాసన సభ దినపత్రిక జనవరి 13



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పురపాలక పరిధిలో గల హొతి %ಎ% గ్రామ శివారు నందుగల సత్వార్ గుండేరావు జామ తోటలో వెలసిన భవానీ మాత మరియు మహేశ్వరి మాత మందిరమునందు ప్రతి సంవత్సరానుసారము ఈ సంవత్సరము కూడా శ్రీ క్రోదినామ సంవత్సర పుష్య మాసము శుద్ధ పౌర్ణమి అయిన సోమవారం నాడు ప్రజల యొక్క బాధ నివారణార్థము లోక కళ్యాణము గూర్చి కుడంబల్ ఆయిచే సంకల్పించిన భవానీ మాత యజ్ఞం వేణు భట్ మహారాజు ఆధ్వర్యంలో శ్రీమతి జగదాంబ శ్రీమత్ పూజారి దంపతులచే భక్తుల సమక్షంలో ఘనంగా భవాని మాత యజ్ఞము నిర్వహించబడినది . ఇట్టి కార్యక్రమంలో శ్రీ శివాజీ జాదవ్, గడ్డంజనార్ధన్, నరసింహారెడ్డి ,తాండూర్ హరి ,సగ్గం శ్రీనివాస్ ,విట్టల్ ,బెజిగం లక్ష్మణ్, సత్యనారాయణ ,నిజాంపేట్ రమేష్ గుప్తా ,బాబు ,సంతోష్ ,శ్రీనివాసరావు, రవి, మాణిక్ రావు, శ్రీనివాస్ గుప్తా, మెదక్ సుధాకర్, బిజెపి నాయకులు అశోక్ బెలిగేరి ,కర్ణాటక, మహారాష్ట్ర మరియు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతముల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భవానీ మాత యజ్ఞంను విజయవంతం చేసినారు

# యువతకి క్రీడా స్ఫూర్తి దాతలు



చండూర్ జనవరి 13 (శాసనసభ న్యూస్):

చండూర్ మండలం పరిధిలోని గుండ్రపల్లి గ్రామంలో సోమవారం రోజు భోగి పండుగ సందర్భంగా యువత కి టీషర్ట్స్ పంపిణీ చేసిన ఎమ్ ఎస్ పి చండూరు మండల అధ్యక్షులు కురుపాటి శంకర్. మరో వైపు అంబేద్కర్ యుత్ కి టీషర్ట్స్ పంపిణీ చేసిన దాత. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల యువత ఆటల పోటీలలో పాల్గొని జిల్లా, రాష్ట్ర స్థాయి లో రాణించాలని కోరుతూ మా పూర్తి సహకారాలు ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో యువకులు , చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ కంఠమహేశ్వర స్వామి బోనాలు

చండూరు జనవరి 13( శాసనసభ న్యూస్):

నల్గొండ జిల్లా చండూరు మండలం బంగారుగడ్డ గ్రామంలో సోమవారం శ్రీ కంఠమహేశ్వర స్వామి బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో తరలివచ్చి స్వామివారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు బోనాల ఊరేగింపు లో శివశక్తుల పూనకాలు పోతురాజు విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో భక్తులు గౌడ సంఘం పెద్దలు, కులస్తులు పెద్ద ఎత్తున, తదితరులు పాల్గొన్నారు.

# మానసిక వికాసమునకు విజ్ఞాన విహారయాత్రలు మేలు



ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి13

విజ్ఞాన విహార యాత్రలతో విద్యార్థులకు చదువుతోపాటు మానసిక ఉల్లాసం కొరకై విహారయాత్రలు ఉపయోగపడతాయని జడ్.పి.హెచ్.ఎస్ ఎలిమినేడు ప్రధానోపాధ్యాయులు మారోజు సుధాకర్ అన్నారు. ఒక రోజు పర్యటన నిమిత్తం వరంగల్ లోని వేయి స్తంభాల గుడి, లక్నవరం, రామప్ప దేవాలయం సందర్శనకు శనివారం రోజున ఉన్నత పాఠశాల నుండి సుమారు 70 మంది విద్యార్థులు విజ్ఞాన విహార యాత్రకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


# మానసిక వికాసమునకు విజ్ఞాన విహారయాత్రలు మేలు





ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి13

విజ్ఞాన విహార యాత్రలతో విద్యార్థులకు చదువుతోపాటు మానసిక ఉల్లాసం కొరకై విహారయాత్రలు ఉపయోగపడతాయని జడ్.పి.హెచ్.ఎస్ ఎలిమినేడు ప్రధానోపాధ్యాయులు మారోజు సుధాకర్ అన్నారు. ఒక రోజు పర్యటన నిమిత్తం వరంగల్ లోని వేయి స్తంభాల గుడి, లక్నవరం, రామప్ప దేవాలయం సందర్శనకు శనివారం రోజున ఉన్నత పాఠశాల నుండి సుమారు 70 మంది విద్యార్థులు విజ్ఞాన విహార యాత్రకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


# జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ

ఈ టన్నెల్ ద్వారా ఏ సీజన్‌లోనైనా లడఖ్‌కు చేరుకోవడానికి వీలవుతుంది. టన్నెల్‌కు సంబంధించి 2015లో ప్రారంభమైన నిర్మాణ పనులు గత ఏడాది పూర్తయ్యాయి. ఈ జెడ్ మోడ్ టన్నెల్ భారత్‌కు వ్యూహాత్మకంగా చాలా కీలకమైనది. దాదాపు సముద్రమట్టానికి 8,500 అడుగుల ఎత్తులో దీన్ని నిర్మించారు. అత్యంత శీతలమైన లడఖ్‌ను ఏ సీజన్‌లో అయినా సందర్శించేందుకు ఈ టన్నెల్ ఉపయోగపడనుంది. ఈ సొరంగం రవాణా వ్యవస్థతోపాటు రక్షణ వ్యవస్థకు కూడా కీలకం కానుంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ సోనామార్గ్ పట్టణానికి టన్నెల్ ద్వారా వెళ్లొచ్చు. జమ్ముకశ్మీర్‌లో 'జడ్ మోడ్' టన్నెల్ ఏర్పాటుతో కార్గిల్ మరింత సురక్షితంగా మారింది. గతంలో కార్గిల్‌లో పాకిస్తాన్ ఉగ్రవాదులు దుశ్చర్యలకు పాల్పడగా భారత్ ఏకంగా యుద్ధమే చేయాల్సి వచ్చింది. శీతాకాలంలో తీవ్రంగా మంచు కురిసే సమయాన్ని ఆసరా చేసుకుని ఉగ్రవాదులు భద్రతాబలగాలపై దాడులకు తెగబడ్డారు. అప్పట్లో కార్గిల్ ప్రాంతం పాకిస్థాన్ ఉగ్రవాదుల హస్తగతమైతే శ్రీనగర్ లేహ్ మధ్య రాకపోకలు నిలిచిపోయేవి. ఇప్పుడు సొరంగం ద్వారా సైన్యం కార్గిల్‌కు వేగంగా చేరుకునే అవకాశం ఉంది.




# క్రికెట్ క్రీడాకారులకు టీషర్ట్స్ స్పాన్సర్ చేసిన - పందుల సత్యం గౌడ్

చండూర్ జనవరి 13 (శాసనసభ న్యూస్):

చందూరు మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న క్రికెట్ ప్రీమియం టోర్నమెంట్లో ఒకటో వార్డ్ కి చెందిన క్రికెట్ క్రీడాకారులకు భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ టీషర్టులు స్పాన్సర్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత అన్ని ఆటలలో రాణించాలని, చండూరు క్రికెట్ క్రీడాకారులు నైపుణ్యంతో ఆడుతూ జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి లో పేరు ప్రఖ్యాతి గడించాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు ఎల్లవేళలా అన్ని విధాలుగా తోడ్పడతానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫస్ట్ వార్డ్ క్రికెట్ క్రీడాకారులు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మండల ప్రజలకు, క్రీడాకారులకు సంక్రాంతి శుభాకాంక్షలు

**-ఇబ్రహీంపట్నం ఏసిపి రాజు, -యాచారం సీఐ ఏ నరసింహారావు**

**-యువత క్రీడల్లో రాణించాలి**

**-సాక్షి రిపోర్టర్ శ్రీశైలం క్రీడాకారులకు 120 మందికి టీ షర్టు పంపిణీ**

యాచారం శాసనసభ న్యూస్ ( జనవరి 13):.




యాచారం మండల ప్రజలకు, మాజీ ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, యువతి యువకులకు, క్రీడాకారులకు ఇబ్రహీంపట్నం ఏసిపి రాజు, యాచారం సీఐ ఏ నరసింహారావు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం అనంతరం మండల పరిధిలో మొండి గౌరెల్లి సంక్రాంత్రి పండుగను పురస్కరించుకొని ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ... యువత చెడు వ్యసనాలకు పాల్పడుద్దని అన్నారు. యువకులు గంజాయికి, డ్రగ్స్ కు, మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని సూచించారు. క్రీడలతో మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటమి సహజమని భావించారు. జీవితంలో ఏదైనా సాధించాలంటే యువకులకు కష్టపడాలని వారు సలహా ఇచ్చారు. యాచారం సాక్షి రిపోర్టర్ తాండ్ర శ్రీశైలం క్రీడాకారులకు 120 మందికి టీ షర్ట్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యాచారం మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

**-కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కానమోని జంగయ్య**



యాచారం శాసనసభ న్యూస్ (జనవరి 13):.

యాచారం మండల ప్రజలకు, అధికారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు శ్రేయోభిలాషులకు రైతులు సుఖ సంతోషాలతో పాడిపంటలతో జీవించాలని నల్లవెల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కానమోని జంగయ్య సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# యాచారం మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

**-కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి**

యాచారం శాసనసభ న్యూస్ (జనవరి 13):.



యాచారం మండల ప్రజలకు, అధికారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు శ్రేయోభిలాషులకు రైతులు సుఖ సంతోషాలతో పాడిపంటలతో జీవించాలని చింతపట్ల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగుల శ్రీనివాసరెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం సంక్రాంతి కానుకగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పోలా రామేశ్వరమ్మ మృతి బాధాకరం

**- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి**

చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 13



చింతపల్లి మండల సూర్య దినపత్రిక విలేకరి పోల అశోక్ మాతృమూర్తి రామేశ్వరమ్మ అకాల మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు.గొడుకొండ్ల గ్రామంలో ఆమె మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు పూల యాదయ్య,బాదేపల్లి నీరంజన్,చాట మల్లేష్ తదితరులున్నారు.

# యువత మంచి కార్యక్రమాలలో భాగస్వాములు కావాలి

**-తులేకలాన్ లో నాగటి భాస్కర్ స్మారక క్రీడోత్సవాలు ప్రారంభం.**
**- ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు**





ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 13

యువత చదువుతో పాటు సమాజానికి ఉపయోగపడే మంచి కార్యక్రమాలలో కూడా భాగస్వాములు కావాలని ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు అన్నారు. ఇటీవల ఆకస్మికంగా మరణించిన ఉద్యోగ సంఘాల నాయకుడు నాగటి భాస్కర్ స్మారకార్థం తులేకలాన్ గ్రామంలో నిర్వహిస్తున్న క్రీడోత్సవాలను జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉన్న అసమానతలు , సామాజిక రుగ్మతలను దూరం చేసేందుకు యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు. దుర్వ్యసనాలకు దూరంగా యువత క్రమశిక్షణతో నైతికంగా ఎదగడానికి క్రీడలు దోహదం చేస్తాయని చెప్పారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించిన నాగటి భాస్కర్ ఉద్యోగ సంఘాల నేతగా ఈ ప్రాంతంలో విశేషమైన సేవలు అందించారని గుర్తుచేశారు. ప్రజలకు మెరుగైన సేవలందించినవారు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని అన్నారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు నాగటి నరేష్ , కళ్యాణ్ ల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యాచారం సిఐ నర్సింహ్మారావు , ఎస్ఐ రామకృష్ణ , మండల %దీ=ా% అధ్యక్షుడు బుగ్గరాములు , జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు బూడిద రాంరెడ్డి , మాజీ ఎంపిటిసి నాగటి నాగమణి , మాజీ సర్పంచులు యాదగిరి , బీరప్ప , ఉపసర్పంచ్ రాజిరెడ్డి , సొసైటీ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి , ఉద్యోగ సంఘాల నాయకులు మారయ్య , మక్కపల్లి రాజు , అరుణ గిరి , శ్రవణ్ , చిలుకల సత్యం , హనుమండ్ల గణేష్ , కొర్వి శ్రీకాంత్ , యూత్ నాయకులు పంబలి నగేష్ , అంగద్ కుమార్ , గుజ్జ గిరి , దయ్యాల కిషన్ , నర్సింహ్మా , ఆంజనేయులు , బాష , వీరన్న , జనార్దన్ రెడ్డి , జగన్ యాదవ్ , అచ్చన జంగయ్య , రవి , శ్రీనివాస్ , జంగారెడ్డి , ప్రవీణ్ , మహేందర్ యాదవ్ , అచ్చన మహేష్ , బండి పాండు , గణేశ , మౌనిక తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ క్రీడలను ప్రభుత్వాలు ప్రోత్సహించాలి

**-ఆనంగంటి వెంకటేష్, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి.**




ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 13

**అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహించి గ్రామీణ స్థాయి నుంచి క్రీడాకారులను ఎంపిక చేసి ఉన్నత స్థాయి క్రీడలకు ఎదిగే విధంగా ప్రోత్సహించాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనంగంటి వెంకటేష్ అన్నారు.సోమవారం ఇబ్రహీంపట్నం మండలం పొల్కంపల్లి గ్రామంలో సంక్రాంతి క్రీడోత్సవాల సందర్భంగా కబ్బడీ టోర్నమెంటును ప్రారంభించి వెంకటేష్ మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం పేరుకు గ్రామీణ క్రీడా ప్రాంగణాలను** ఏర్పాటు చేసి కనీసం క్రీడా సామాగ్రిని అట్టి మైదానాలలో ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలమైందని,కోట్ల రూపాయలు క్రీడా మైదానాల పేరుతో ఖర్చుచేసి గ్రామీణ స్థాయి యువతకు ఉపయోగం లేకుండా పోయిందని అన్నారు.గ్రామాల్లో అనేకమంది నైపుణ్యం కలిగిన యువత ఉన్నారనీ,వారికి గత ప్రభుత్వం నుంచి కనీసం ప్రోత్సాహం లేక వెనుకపడ్డారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ స్థాయి యువతను క్రీడలకు ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. సామెల్,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్.జంగయ్య,పి. జగన్,సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్.బుగ్గరములు, సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎ.వెంకటేష్, సిహెచ్ నరసింహ, టి.నరసింహ,పిఎన్ఎం జిల్లా కార్యదర్శి జి.గణేష్,సిపిఎం గ్రామ కార్యదర్శి ఎ.నరసింహ, శాఖ కార్యదర్శులు పి.యాదయ్య, ఎం.కర్ణకార్ రెడ్డి,పి.స్వామి, రైతు సంఘం మండల నాయకులు జి అశోక్, పిఎన్ఎం మండల కార్యదర్శి పి.ధనేశ్వర్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు రాఘవేందర్, పిఎసిఎస్ బ్యాంక్ డైరెక్టర్ సార్ల బాలయ్య, డివైఎఫ్ఐ గ్రామ కార్యదర్శి వి.శివ,పిఎసిఎస్ గ్రామ అధ్యక్షులు కె. దనంజీ,డివైఎఫ్ఐ గ్రామ నాయకులు డి.శివ, ప్రజా సంఘాల నాయకులు, ఎ.బాలరాజు,పి.వెంకటేష్, కె.శ్రీనివాస్, కె.బాలరాజు, ఎ.పాండు, సిహెచ్ యాదయ్య,వి.దానయ్య, ఆహ్వాన సంఘం నాయకులు,వి.చరణ్, పి. శ్రీహరి,పి.సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

## అధికార లాంఛనాలతో

# మంద జగన్నాథం అంత్యక్రియలు

గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మందా జగన్నాథం.. నిమ్స్‌లో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి కన్నుమూశారు. ఆయన కొంతకాలంగా మధుమేహం, రక్తపోటు, గుండె, మూత్రపిండాల సమస్యలతో బాధపడుతున్నారు. గత నెల 22న ఊపిరితిత్తుల సమస్య రావడంతో కుటుంబసభ్యులు నిమ్స్‌లో చేర్చారు. రోజురోజుకూ పరిస్థితి విషమించడంతో ఆయనను ఆర్ఐసీయూలో వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించారు. ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా గుండెపోటు రాగా, వెంటనే అత్యవసర వైద్య చికిత్స అందించినా ఫలితం దక్కలేదు. రాత్రి 7.40గంటలకు మృతిచెందినట్టు నిమ్స్ వైద్యులు బులెటిన్ విడుదల చేశారు. మందా జగన్నాథం భౌతికకాయాన్ని నిమ్స్ నుంచి హైదరాబాద్‌లోని చంపాపేట్‌కు తరలించారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు సంతోష్‌నగర్ శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు తెలిపారు జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం, ప్రస్తుత ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామంలో పెద్దపుల్లయ్య- మంద సవారమ్మ దంపతులకు 1951 మే 22వ తేదీన మందా జగన్నాథం జన్మించారు. ఆయన తండ్రి నాగార్జునసాగర్‌లోని పైలాన్ కాలనీలో మెకానికల్ విభాగంలో వాచ్‌మెన్‌గా, తల్లి సవారమ్మ హిల్‌కాలనీలో ఆఫీస్ అటెండెంట్‌గా పని చేశారు. విద్యాభ్యాసం అనంతరం వైద్య వృత్తిలో కొనసాగారు. ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీ నుంచి పోటీచేసి నాగర్‌కర్నూల్ ఎంపీగా విజయం సాధించారు. పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కూడా కొనసాగారు. తర్వాత కొంతకాలానికి కాంగ్రెస్ పార్టీలో చేరారు. 1996, 1999, 2004, 2009 ఎన్నికల్లో టీడీపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి ఎంపీగా పోటీచేసి విజయం సాధించారు. 2014 మలిదశ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ అడుగు జాడల్లో నడిచారు




# మాతా పితరుల ఆశ్రమంలో లయన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జయంతి

ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 13

ఇబ్రహీంపట్నం మాతా పితరుల ఆశ్రమం లో లయన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు లయన్ మెల్విన్ జోన్స్ జయంతి కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మెల్విన్ జోన్స్ చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించడం జరిగింది. మెల్విన్ జోన్స్ స్థాపించిన లయన్స్ క్లబ్ ద్వారా సుమారు 200 పైచిలుకు దేశాలలో,పలు సేవకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్లబ్ ల ద్వారా ఉచిత హెల్త్ క్యాంపులు, ఉచితంగా కంటికి సంబంధించిన ఆపరేషన్లులు, హంగర్ రిలీఫ్ క్యాంపులు, పేదలకు ఉచిత విద్య,రక్త దానం అవసరం అయిన వారికి ఎదో ఒక విధంగా సహాయం చేస్తూనే ఉన్నారు.మన తెలుగు రాష్ట్రా లలో వరదలు వచ్చినపుడు కూడా క్లబ్ ద్వారా వరద బాధితులకు సహాయం చేసారు. అదే విదంగా ఈ రోజు అశ్రమం లోని 8 మందికి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ ఇబ్రహీంపట్నం ప్రెసిడెంట్ లయన్ నర్సింహ్మా, సెక్రటరీ లయన్ పండుగ బాలరాజ్, కోశాధికారి లయన్ భీమ్ రావు, లయన్ కె.వి రమేష్ రాజు (డిస్ట్రిక్ట్ కో ఆర్డనేటర్ ఫర్ ఇమేజ్ బిల్డింగ్ ), లయన్ నెల్లి అశోక్ కుమార్, ఆశ్రమం నిర్వాహకులు భాస్కర్ రావు ఆశ్రమం లోని వారు పాల్గొన్నారు

# పేదల సొంత ఇంటి కల నెరవేరబోతోంది

ఒక్క రూపాయి ఎవరికీ ఇవ్వాల్సిన పని లేదని స్పష్టం చేశారు. కేవలం పేదవారయితే చాలు ఇందిరమ్మ ఇల్లు వస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు నిరంతర పక్రియ అని చెప్పారు. సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్రంలో పేదవాడికి తీయని కబురు చెబుతున్నామని అన్నారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేయబోతున్నామని అన్నారు. నాలుగేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగబోతోందన్నారు. రైతులకు రైతు బంధు పథకం ద్వారా ఎకరాకు రూ. 12 వేలు ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన పేదలకు రేషన్ కార్డు ఇవ్వబోతున్నామని చెప్పారు. రాష్ట్రంలో భూమి లేని నిరుపేదలకు దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఇందిరమ్మ భరోసా పథకం ధ్వారా రూ.12 వేలు రెండు విడతలుగా ఇవ్వబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# ఘనంగా భవానీ మాత యజ్ఞం

జహీరాబాద్, శాసన సభ న్యూస్ జనవరి 13

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పురపాలక పరిధిలో గల హొతిగ్రామ శివారులో సత్వార్ గుండేరావు జామ తోటలో వెలసిన భవానీ మాత , మహేశ్వరి మాత మందిరములో ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరము కూడా శ్రీ క్రోదినామ సంవత్సర పుష్య మాసము శుద్ధ పౌర్ణమి సోమవారం నాడు ప్రజల బాధ నివారణార్థము లోక కళ్యాణము గూర్చి కుడంబల్ చే సంకల్పించిన భవానీ మాత యజ్ఞం వేణు భట్ మహారాజు ఆధ్వర్యంలో శ్రీమతి జగదాంబ పూజారి దంపతులచే భక్తుల సమక్షంలో ఘనంగా భవాని మాత యజ్ఞము నిర్వహించబడినది .

ఈకార్యక్రమంలో శివాజీ జాదవ్, గడ్డంజనార్ధన్, నరసింహ్మారెడ్డి ,తాండూర్ హరి ,సగ్గం శ్రీనివాస్ ,విట్టల్ ,బెజిగం లక్ష్మణ్, సత్యనారాయణ ,నిజాంపేట్ రమేష్ గుప్తా ,బాబు ,సంతోష్ ,శ్రీనివాసరావు, రవి, మాణిక్ రావు, శ్రీనివాస్ గుప్తా, మెదక్ సుధాకర్, బిజెపి నాయకులు అశోక్ బెలిగేరి ,కర్ణాటక, మహారాష్ట్ర తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతముల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భవానీ మాత యజ్ఞంను విజయవంతం చేసారు.

# ఉజ్జిని వాసుదేవ రావు మృతి బాధాకరం

**-బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి**



చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 13

చింతపల్లి మండలం ఘడియ గౌరారం గ్రామానికి చెందిన ఉజ్జిని వాసుదేవ రావు మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు.సోమవారం ఘడియ గౌరారం గ్రామంలో వాసుదేవ రావు మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు ఉజ్జయిని విద్య సాగర్ రావు,పూల యాదయ్య , బాదేపల్లి నీరంజన్ , జక్కుల వెంకటయ్య తదితరులున్నారు.

# డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో క్రీడోత్సవాలు




మంచాల, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 13

మంచాల మండలంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఆరుట్ల గ్రామంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలోనిర్వహిస్తున్న క్రీడోత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా నాయకుడు వెదిరె వెంకట రమణారెడ్డి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్.

ఈ సందర్భంగా క్రీడల్లో గెలుపొందిన యువకులకు బహుమతులు అందజేసిన వెదిరె వెంకట రమణారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు క్రీడాల్లో పాల్గొనటానికి మరింత ఉత్సాహం చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచాల మండలం వైయస్ అర్ యువ సేన నాయకుడు లొంగరి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ నాయకుడు

కొండిగారి జగదీష్, సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి కొండిగారి బుచ్చయ్య, సిపిఎం పార్టీ మండలం కమిటి సభ్యులు నూకం రవి ముదిరాజ్ , మార బుగ్గ రాములు, బడ్డు విజయ్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో పోలమోని సత్తయ్య మృతి



మంచాల, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 13

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో తన వ్యవసాయ పొలంలో పని చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి పొలమోని సత్తయ్య ముదిరాజ్ అనేరయిత్ మృతి చెందాడు. విషయం తెలుసుకుని సత్తయ్య మృత దేహం పై పూలమాల వేసి నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ మంచాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు కావాలి బుగ్గ రాములు ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు. వెదిరె వెంకట రమణారెడ్డి, సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్.ఈ సందర్భంగా కిసాన్ సెల్ అధ్యక్షుడు కావాలి బుగ్గ రాములు ముదిరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతు సత్తయ్య కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. రైతు సత్తయ్య ప్రభుత్వం నుండే వచ్చే రైతు బీమా ఇంక ఏమైనా బెనిఫిట్స్ రావలసి ఉంటే ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి రైతకుటుంబానికిమేలుజరిగేలాచూస్తామనిఅన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు నూకం కృష్ణ ముదిరాజ్, బుస్సు నరేష్ ముదిరాజ్, కావలి యాదయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై పోలీసులు ఉక్కుపాదం

**- జిల్లా ఎస్పీ వకుల్ జిందల్**







విజయనగరం :
జిల్లాలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించే కోడి పందాలు, పేకాటలు మరియు ఇతర జూద క్రీడలపై జిల్లా పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జనవరి 13న తెలిపారు.
సంక్రాంతి పండగ పేరుతో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా జిల్లా పోలీసులు చేపట్టిన ముందస్తు చర్యలు సత్ఫలితాలిచ్చాయని జిల్లా ఎస్పీ అన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది గ్రామాలను సందర్శించి, గ్రామ పెద్దలు, స్థానికులతో సమావేశాలు ఏర్పాటు చేసి, సంక్రాంతి పేరుతో చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిర్వహించ వద్దని, గ్రామాలకు చెడ్డ పేరును తీసుకు రావద్దని, సంక్రాంతి పండగను సంప్రదాయ రీతిలో నిర్వహించు కోవాలని, పోలీసుశాఖకు సహకరించాలని కోరామన్నారు. నిబంధనలు అతిక్రమించి, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే, వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించామన్నారు. గ్రామ శివార్ల ప్రాంతాల్లో డ్రోన్స్ తో నిఘా పెట్టామని, పోలీసు, రెవెన్యూ అధికారులతో సంయుక్తంగా ప్రత్యేకంగా మండల స్థాయిలో బృందాలను కూడా ఏర్పాటు చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. విజయనగరం రూరల్ పోలీసు స్టేషను పరిధిలోని కోరుకొండపాలెం గ్రామంలో అనధికారంగా మద్యం
విక్రయిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసి, అరెస్టు చేసి, వారి వద్ద నుండి 30 క్వార్టరు మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకొన్నామన్నారు.
గరివిడి మండలంలో జి.అగ్రహారం గ్రామ శివార్లలో అనధికారంగా మద్యం విక్రయిస్తున్న ఒకరిపై కేసు నమోదు చేసి, 16 క్వార్టరు మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నామన్నారు.
బొబ్బిలి మండలం దిబ్బగుడ్డివలన గ్రామ శివార్లలో పేకాట ఆడుతున్న వారిపై బొబ్బిలి పోలీసులు రైడ్ చేసి, పేకాట ఆడుతున్న వారిపై కేసు నమోదు చేసి, ఐదుగురిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి రూ.35,200/-ల నగదు, నాలుగు మొబైల్ ఫోన్లును సీజ్ చేసామన్నారు.
డెంకాడ మండలం గొలగాం గ్రామ శివార్లలో పేకాట ఆడుతున్న వారిపై డెంకాడ పోలీసులు రైడ్ చేసి, పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి రూ.15,100/-ల నగదు, మూడు మోటారు సైకిళ్ళును సీజ్ చేసామన్నారు. డెంకాడ మండలం చొల్లంగిపేట గ్రామ రచ్చబండ వద్ద పేకాట ఆడుతున్న వారిపై డెంకాడ పోలీసులు రైడ్ చేసి, పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి రూ.5,250/-ల నగదు సీజ్ చేసామన్నారు. గజపతినగరం మండలంలో కోడి పందాలు ఆడుతున్న వారిపై పోలీసులు రైడ్ చేసి, కోడి పందాలు ఆడుతున్న ఇద్దరిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి రూ.8,100/-ల నగదు, రెండు కోడిపుంజులను సీజ్ చేసామన్నారు. బొండపల్లి మండలంలో కోడి పందాలు ఆడుతున్న వారిపై పోలీసులు రైడ్ చేసి, కోడి పందాలు ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి రూ.8,900/- ల నగదు, ఆరు కోడి పుంజులను సీజ్ చేసామన్నారు.సంక్రాంతి పండగ పేరుతో కోడి పందాలు, పేకాటలకు దూరంగా ఉండాలని, పండగను సంప్రదాయ రీతిలో నిర్వహించు కోవాలని ప్రజలకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మరోసారి ప్రజలకు పిలుపునిచ్చారు

# గ్రామాల్లోని అన్ని రోడ్లను సిసి రోడ్లుగా మారుస్తాం

**- ప్రతి ఇంటికి కుళాయి ద్వారా నీరు అందిస్తాం**

**- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ళు నిర్మించి ఇస్తాము**

**- సబ్సిడీ పై వచ్చే బోట్లకు మత్స్యకారులు దరఖాస్తు చేసుకోండి**

**- సీసీ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమంలో తెలిపిన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి**

కావలి, గ్రామాల్లో ఉన్న అన్ని మట్టి రోడ్లను త్వరలోనే సీసీ రోడ్లుగా మారుస్తామని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం కావలి రూరల్ మండలంలోని తుమ్మలపెంట, అన్నగారిపాలెం పంచాయతీ ల్లో పలు సిమెంట్ రోడ్లకు ఆయన శంకుస్థాపన చేశారు. ఉదయం ప్రారంభం అయిన శంకుస్థాపనల కార్యక్రమం రాత్రి వరకు కొనసాగింది. ప్రతి గ్రామంలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి విచ్చేసిన ఆయన దారి పొడవునా జననీరాజనాలు అందుకున్నారు. కొత్తసత్రం హరిజనవాడ లో 10 లక్షలు, చినరాముడు పాలెంలో 20 లక్షలు, తుమ్మలపెంట పల్లిపాలెంలో 67.40 లక్షలు,తుమ్మలపెంట బి కెనాల్ నుండి బీచ్ రిసార్ట్ వరకు 55 లక్షలు, తుమ్మలపెంట పట్టపుపాలెంలో 42.60లక్షలు, నడింపల్లి లో 12.40 లక్షలు,ఒట్టూరులో25లక్షలు, వెంకటేశ్వరపురం లో 90 లక్షలకు సంబందించిన సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ప్రతి చోట ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. సమస్యలను పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. వెంకటేశ్వరపురంలో బోగి మంటలు వేసి భోగి శుభాకాంక్షలు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తుమ్మలపెంట రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందని, త్వరలోనే ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని తెలిపారు. తుమ్మలపెంట గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నానని, ఇకపై గ్రామ బాధ్యత నాదని తెలిపారు. గత వైసీపీ ఐదేళ్ల పాలన అధ్వానంగా సాగిందని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని తెలిపారు. గ్రామాల్లోని ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా నీరందించే కార్యక్రమం చేపట్టబోతున్నామని తెలిపారు. ఇళ్ళు లేని ప్రతి ఒక్కరికీ ఇళ్ళు నిర్మించి ఇస్తామని తెలిపారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ మత్స్యకారులకు వరమని తెలిపారు. ప్రభుత్వం సబ్సిడీ పై ఇచ్చే బోట్లకు మత్స్యకారులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, నాయుడు రాంప్రసాద్, పాలడుగు రంగారావు, బోట్లగుంట శ్రీహరి నాయుడు,తహసీల్దార్ శ్రావణ్ కుమార్, ఎంపీడివో శ్రీదేవి,ఎపివో పెంచలమ్మ, పంచాయతీ రాజ్ ఈఈ వేణుగోపాల్, డిఈ వెంకటేశ్వర్లు, ఏఈ సుబ్రహ్మణ్యం, రూరల్ సిఐ రాజేశ్వరరావు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి మహిదర్ రెడ్డి



కందుకూరు,
శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారిని మాజీ మంత్రి మహీధర్ రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. ఆలయంలో జరుగుతున్న అనివేటి మండప నిర్మాణ పనులను ఆయన పరిశీలించి, మండపాన్ని త్వరగా పూర్తి చేయాలని శిల్పి శ్రీనివాస్ ను కోరారు. ఆయన వెంట ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఉన్నారు.

## కావలిలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు.

కావలి,
స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కావలి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా "స్వామి వివేకానంద" విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత వివేకనంద అడుగుజాడల్లో నడవాలని ఆయన మాటలే యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు.కార్యక్రమంలో వివేకానంద యూత్ సభ్యులు,టీడీపీ నేతలు, కార్యకర్తలు,వివేకానంద అభిమానులు పాల్గొన్నారు.

## పోకూరులో గోకులం షెడ్డు ప్రారంభం

వలేటివారిపాలెం,
పల్లె పండుగ కార్యక్రమంలో బాగంగా పోకూరు గ్రామంలో ఘట్టమనేని రామాదేవి కుటుంబానికి ప్రభుత్వం కేటాయించిన గోకులం షెడ్డును ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎపిడి బాబూరావు, ఎపిఓ మహేష్, టి ఏ మెట్టల అశోక్, ఈ సి వంశీ, ఎఫ్ ఏ నవులూరి సుబ్బానాయుడు మరియు టిడిపి పార్టీ అధ్యక్షుడు ముళ్ళమూడి మాల్యాద్రి, నాయకులు నలమోతు రవీంద్ర, సోమినేని తిరుమల, గొట్టిపాటి హరి, ఘట్టమనేని లక్ష్మీ నరసింహాం, అత్తోట వెంకటేశ్వర్లు, బొల్లినేని నరసింహం,నవులూరు రమణయ్య , నవులూరి రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డిపై మూడు కేసులు నమోదు

సమావేశంలో ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, సంజయ్ కొట్టుకున్నారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన సందర్భంగా జిల్లా సమీక్షా సమావేశంలో ప్రభుత్వ పథకాలపై చర్చ జరిగింది. ఈ సమావేశానికి మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సహా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మైక్ తీసుకుని మాట్లాడే ప్రయత్నం చేశారు. దీంతో ఆగ్రహానికి గురైన కౌశిక్ రెడ్డి నువ్వు ఏ పార్టీ అంటూ సంజయ్‌ను ప్రశ్నించారు. దమ్ముంటే కాంగ్రెస్ టికెట్‌పై గెలవాలని సవాల్ చేశారు. దీంతో ఇద్దరి మధ్య మాటల యుద్ధం జరిగింది. వాగ్వాదం కాస్తా ముదిరి ఇద్దరూ ఒకరిపై మరొకరు చేయి చేసుకున్నారు. మంత్రుల ఎదుటే కొట్టుకున్నారు. దీంతో రంగ ప్రవేశం చేసిన పోలీసులు కౌశిక్ రెడ్డిని కలెక్టరేట్ నుంచి బలవంతంగా బయటకు లాక్కెళ్లారు. వివాదం నేపథ్యంలో అక్కడంతా గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. కాగా, బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా మాట్లాడడం ఏంటని కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. మరోవైపు కౌశిక్ రెడ్డి ఎక్కడుంటే అక్కడ వివాదాలు ఉంటాయని కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ అమ్ముడుపోయారని పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. సంజయ్‌ను నువ్వు ఏ పార్టీ అని అడిగితే కాంగ్రెస్ పార్టీ అని చెబుతున్నారన్నారు. అలా అయితే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ టికెట్‌పై గెలిచి చూపించాలని కౌశిక్ రెడ్డి సవాల్ చేశారు. కేసీఆర్ పెట్టిన భిక్ష వల్ల నువ్వు ఎమ్మెల్యేగా గెలిచావని.. అలాంటిది ఆయనపైనే విమర్శలు చేస్తున్నావు, నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నావన్నారు. తాము కచ్చితంగా నిలదీస్తామని.. అడుగడుగునా అడ్డుకుంటామని తెలిపారు. కాగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తీరుపై మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌశిక్ రెడ్డి వ్యవహారాన్ని మంత్రి ఉత్తమ్ తీవ్రంగా ఖండించారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌ను అడ్డుకుని దాడి చేయడంపై కరెక్ట్ కాదంటూ మండిపడ్డారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. పేదవానికి మేలు జరిగే కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రవర్తన ఏ మాత్రం బాగోలేదని మండిపడ్డారు. పోలీసులు అదుపు చేసిన ఆగకపోవడం దారుణమని అన్నారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# కిషన్ రెడ్డి నివాసంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

న్యూఢిల్లీ,జనవరి13
తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. రంగురంగుల రంగవల్లులతో గ్రామాలు, పట్టణాలు ముస్తాబు కాగా.. కోడి పందేలు, ఎడ్ల పందేలతో పండగను ఘనంగా నిర్వహిస్తున్నారు. మరోవైపు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఇంట్లో సంక్రాంతి సంబరాలు హోరెత్తిపోతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలోని ఆయన నివాసంలో సోమవారం సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతోపాటు పలువురు కేంద్ర మంత్రులు, సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ వేడుకల్లో స్పీకర్ ఓం బిర్లా, కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసరాజు, సినీనటుడు చిరంజీవి, ఏఐజీ ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి, పీవీ సింధు వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను మోదీ వీక్షించారు. గాయని సునీత పాటలతో అలరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి వెంకటేశ్వరస్వామి ప్రతిమను కిషన్‌రెడ్డి అందజేశారు. ఎంపీలు లక్ష్మణ్, అనురాగ్ ఠాకూర్, ఈటెల రాజేందర్, ధర్మపురి అరవింద్, రఘునందన్ రావు, లక్ష్మణ్, గోడెం నగేష్, బాలశౌరి, కొండ విశ్వేశ్వర్ రెడ్డి , డి.కె.అరుణ సహా పలువురు తెలంగాణ బీజేపీ నేతలు సైతం వేడుకలో పాల్గొన్నారు. అలాగే లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మంత్రులు గజేంద్ర సింగ్ షెకావత్, జ్యోతి రాధిత్య సింధియా, మనోహర్ లాల్ కట్టర్, పెమ్మసాని చంద్రశేఖర్, బండి సంజయ్, సతీశ్ చంద్ర దూబే, శ్రీనివాస్ వర్మ హాజరయ్యారు. మరోవైపు పలువురు ఎంపీలు, పారిశ్రామికవేత్తలు, బీజేపీ నేతలు కిషన్ రెడ్డి నివాసానికి భారీగా చేరుకున్నారు. కేంద్ర మంత్రి నివాసానికి చేరుకున్న ప్రధాని మోదీకి కిషన్ రెడ్డి, చిరంజీవి, పెమ్మసాని చంద్రశేఖర్ సాదర స్వాగతం పలికారు. సంక్రాంతి వేడుకల నేపథ్యంలో తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా కిషన్ రెడ్డి ఇంటిని ముస్తాబు చేశారు. అతిథులకు తెలుగు వంటలను సైతం రుచి చూపించేలా పలు వంటకాలను సిద్ధం చేశారు.

# నేర నియంత్రణకు డ్రోన్స్ పర్యవేక్షణ

**- విజయనగరం వన్ టౌన్ సిఐ ఎస్.శ్రీనివాస్**

నేటి కాలం - విజయనగరం: పట్టణంలో పండగ సందర్భంగా నేరాలను నియంత్రించుటకు డ్రోన్స్ వినియోగించి, పర్యవేక్షణ చేస్తున్నట్లుగా వన్ టౌన్ సిఐ ఎస్.శ్రీనివాస్ జనవరి 13న తెలిపారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో పట్టణంలో నేరాలను నియంత్రించుటకు విజిబుల్ పోలీసింగ్ చేపట్టామన్నారు. విజిబుల్ పోలిసింగులో భాగంగా రద్దీ ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేసేందుకు, నేరాలను నియంత్రించుటకు డ్రోన్స్ వినియోగించామన్నారు. డ్రోన్స్ సహకారంతో పట్టణంలో ట్రాఫిక్ రెగ్యులేట్ చేయడంతో పాటు నేరాలు నియంత్రించుటకు, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా పెట్టేందుకు, రద్దీ ప్రాంతాల్లో డ్రోన్స్ ను పంపి ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని వన్ టౌన్ సిఐ తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో అసాంఘిక కార్యక్రమాలు చేపట్టే వారిపైన నిఘా పెట్టేందుకు, ప్రజాశాంతికి భంగం కలిగించే వారిపైన, ఓపెన్ డ్రింకింగ్ చేసే వారి పైన డ్రోన్స్ ని పంపి, వారి చట్ట వ్యతిరేక చర్యలు నియంత్రిస్తున్నామన్నారు. నేర నియంత్రణలో సాంకేతికతను, డ్రోన్స్ వినియోగిస్తూ నేరాలను నియంత్రించేందుకు చర్యలు చేపడుతున్నట్లుగా వన్ టౌన్ సీఐ ఎస్.శ్రీనివాస్ తెలిపారు.
పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ఎస్సైలు నరేష్, సురేంద్ర నాయుడు, ప్రసన్న కుమార్ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది విజిబుల్ పోలీసింగు నిర్వహించారు.

